Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280
# తెలంగాణవీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
స్పాట్ ఎడిషన్
epaper.telanganaveena.com హైదరాబాద్ గురువారం 27.06.2024

## ఇవాళ కూడా ఢిల్లీలోనే సీఎం రేవంత్



తెలంగాణవీణ, హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 24న ఢిల్లీ వెళ్లారు. అప్పటి నుంచి ఆయన వివిధ కేంద్రమంత్రులతో సమావేశాలు అవుతూనే... అధినాయకత్వంతో కూడా చర్చలు జరుపుతున్నారు. మూడురోజులుగా ఢిల్లీలోనే ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి.. రాష్ట్రానికి రావాల్సిన నిధులపై తొలిరెండు రోజులు పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమయ్యారు. మూడోరోజు బుధవారం పీసీసీ చీఫ్ నియామకం, రాష్ట్ర కేబినెట్ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీపై మంత్రులతో కలిసి కాంగ్రెస్ హైకమాండ్‌తో భేటీ అయ్యారు. రాష్ట్ర కేబినెట్‌విస్తరణపై ఢిల్లీ వేదికగా కాంగ్రెస్ హైకమాండ్‌తో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు జరిపిన చర్చలు కొలిక్కిరాలేదు. ప్రస్తుతం ఆరు కేబినెట్ బెర్త్‌లు ఖాళీగా ఉన్నప్పటికీ ప్రధానంగా నాలుగింటి భర్తీపైనే దృష్టిపెట్టారు. హైకమాండ్‌కు నలుగురి పేర్లతో సీఎం రేవంత్‌లిస్టు ఇవ్వగా.. మరో రెండు పేర్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రపోజ్ చేశారు. దీంతో అందరూ కలిసి ఒక నిర్ణయానికి వచ్చి నలుగురి పేర్లతో రావాలని హైకమాండ్ సూచించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే నేడు కూడా సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలోనే ఉండనున్నారు.


## సీత రామ మోటార్ల ట్రైల్ రన్ సక్సెస్




తెలంగాణవీణ,జగిత్యాల జిల్లా

ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్ జిల్లా సస్యశ్యామల చేసేందుకు ఉద్దేశించిన సీతారామ ప్రాజెక్టు మోటార్ల ట్రైయిల్ రన్ గటగా రాత్రి సక్సెస్ అయింది. గత వారం రోజుల నుంచి సీతారామ ప్రాజెక్టు మోటార్లని రన్ చేయడానికి అధికారులు చేస్తున్న ప్రయత్నం కొలిక్కి వచ్చింది .సీతారామ ప్రాజెక్టు సక్సెస్ అయిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. 17 వేల కోట్ల రూపాయలు అంచనా తో పది లక్షల ఎకరాలకి సాగునీటిని అందించేందుకు కోసం సీతారామ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు గత ప్రభుత్వ హయాంలో చేపట్టారు .ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ఆటుపోటులను ఎదుర్కొంది. గత ప్రభుత్వంలో ఏడు వేల కోట్ల రూపాయలని సీతారామ ప్రాజెక్టు కోసం వ్యయం చేశారు. అయితే ఇప్పటికే కొన్ని చోట్ల భూసేకరణ సమస్యగా ఉంది .ఈ నేపథ్యంలో సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి మొత్తం కూడా మోటార్లు సిద్ధం అయినప్పటికీ ఇంకా కాలువలు నిర్మాణం పూర్తి కాలేదు. అయితే కొంతమేరకు కాలువల నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో ఏనుకూర్ నుంచి వైరా వరకు మరో కాలువని 90 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపడుతున్నారు.ఈ కాలువ నిర్మాణం ఆగస్టు నెలకి పూర్తి అవుతుంది. ఇది పూర్తి అయితే గోదావరి నుంచి సీతారామ ఎత్తి పోతల పథకం ద్వారా సాగునీటిని మోటార్ల ద్వారా తీసుకొని వైరా వరకు సాగునీరు వస్తుంది. వైరా రిజర్వాయర్ నుంచి నాగర్జున సాగర్ కాలువల ద్వారా సత్తుపల్లి వరకు సాగునీటిని అందించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీతారామ ప్రాజెక్టు పై ప్రత్యేక దృష్టి సారించి మంత్రి అయిన దగ్గర నుంచి నిరంతరం సీతారామ ప్రాజెక్టు కోసం నిర్మాణం కోసం పూర్తి చేసేందుకు అధికారులు వెంట పడటం జరిగింది. ఈ నేపథ్యంలో సీతారామ ప్రాజెక్టు సంబంధించి మోటార్ల ట్రైలరింగ్ గత రాత్రి అశ్వాపురం మండలం పీజీ కొత్తూరు వద్ద సక్సెస్ అయింది. ముందుగా ప్రాజెక్టు నిర్మాణాన్ని 13 వేల కోట్ల కి టెండర్లు పిలిచినప్పటికీ ఆ తర్వాత నిర్మాణ వ్యయం పెరగడంతో మొత్తం 17 వేల కోట్లకి పెరిగింది ఖమ్మం జిల్లాలో 4 లక్షల ఎకరాలకు భద్రాద్రి జిల్లాలో మూడు లక్షల ఎకరాలకి మహబూబాద్ జిల్లాలో రెండున్నర లక్షల ఎకరాలకి సాగునీరు అందనుంది

## జగన్ ఫోటోతో పంపిణీ చేసిన భూహక్కు పత్రాలపై ప్రభుత్వం కీలక నిర్ణయం





తెలంగాణవీణ, ఏపీ బ్యూరో

జగన్ ఫోటోతో ఉన్న భూ హక్కు పత్రాలను వెనక్కి తీసుకోవాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. రీసర్వే పూర్తయిన 4,618 గ్రామాల్లో 20.19 లక్షల భూ హక్కు పత్రాలను గత ప్రభుత్వం పంపిణీ చేసింది. వీటన్నింటిపై అప్పటి సీఎం జగన్ మోహన్ రెడ్డి ఫొటోను ముద్రించి భూ యాజమానులకు అందజేశారు. అయితే, ఎన్నికల ప్రచార సమయంలో ఈ అంశంపై చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. తాము అధికారంలోకి వస్తే మీ భూమికి చెందిన పాస్ పుస్తకాలపై జగన్ ఫొటోను తొలగిస్తామని హామీ ఇచ్చారు. అప్పుడు ఇచ్చిన హామీమేరకు.. జగన్ బొమ్మతో పంపిణీ జరిగిన భూ హక్కు పత్రాలను స్వాధీనం చేసుకొని వాటి స్థానంలో కొత్త పాస్ పుస్తకాలు జారీచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. జగన్ బొమ్మతో ఉన్న భూ హక్కు పత్రాల స్థానంలో రాజముద్రతోఉన్న పాస్ పుస్తకాలను భూ హక్కుదారులకు అధికారులు త్వరలో పంపిణీ చేయనున్నారు.

## నేపాల్‌ను ముంచెత్తుతున్న భారీ వర్షాలు



తెలంగాణవీణ,జాతీయం

నేపాల్‌లో రుతుపవనాల రాకతోనే వినాశనం మొదలైంది. నేపాల్‌ని భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. కుండపోతగా కురుస్తున్న వర్షాలతో జనజీవితం స్తంభించిపోయింది. పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడ్డాయి. పిడుగుల వర్షానికి తోడు వరదలు బీభత్సం సృష్టించాయి. ఆ దేశవ్యాప్తంగా 24 గంటల్లో 14 మంది మరణించారు. హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్‌డిఆర్‌ఎంఎ) రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపడుతోంది.నేపాల్‌లో కురుస్తున్న భారీ వర్షాలు దేశానికి తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయి. ఈ వర్షాల వల్ల చాలాచోట్ల కరెంట్, టెలికమ్యూనికేషన్ వ్యవస్థ దారుణంగా దెబ్బతింది. ఇక ఇప్పటివరకు కొండచరియలు విరిగిపడి ఎనిమిది మంది, పిడుగుపాటు కారణంగా ఐదుగురు, వరదల కారణంగా ఒకరు ప్రాణాలు కోల్పోయినట్లు నేపాల్ ప్రభుత్వం ప్రకటించింది. ఒక్క లామ్‌జంగ్‌లో కొండచరియలు విరిగిపడి ఐదుగురు మృతి చెందడంతో అత్యధిక సంఖ్యలో మరణాలు సంభవించాయి. జూన్ 26, 2024న రుతుపవనాల సీజన్ ప్రారంభమైనప్పటి నుండి, మొత్తం 28 మంది మరణించినట్లు నేపాల్ హోం మంత్రిత్వ శాఖ రికార్డులు చెబుతున్నాయి.

## పవర్ కోసం సన్‌ఫ్లవర్స్ అవుతున్న లీడర్స్



ఎవరు అధికారంలో ఉన్నా వలసలను ప్రోత్సహించడం కామన్ అయిపోయింది. అపోజిషన్ వీక్‌గా ఉండాలని.. తమకు వ్యతిరేకంగా పోరాడేందుకు వీలు లేకుండా మనోధైర్యం దెబ్బతీసే ప్రయత్నాల్లో భాగంగా ఈ జంపింగ్స్‌ను ప్రోత్సహిస్తారని చెప్తున్నారు పొలిటికల్ ఎక్స్ పర్ట్స్. ఈ గట్టున ఉంటావా? ఆ గట్టున ఉంటావా? ఏ గట్టున ఉండాలో సమయాన్ని బట్టి లీడర్లు ఎప్పుడూ క్లారిటీతోనే ఉంటారు. ఏ నేతను ఎన్నుకోవాలో అన్నదాంట్లో ఓటర్లకు మాత్రమే కన్ ఫ్యూజన్ ఉంటుంది. బెల్లం ఉన్న దగ్గరే ఈగలు వాలతాయి. అధికారం ఉన్న దగ్గరే హడావిడి ఉంటుంది. ఒక్కసారి పవర్ పోతే మాట్లాడించే వాడు కూడా దిక్కు ఉండడు. గల్లీ నుండి ఢిల్లీ వరకు దేశంలో ఇదే పరిస్థితి ఉంది. ఈ రాష్ట్రం ఆ రాష్ట్రం అని కాదు. పార్టీ ఏదైనా, లీడర్ ఎంత పెద్ద తోపైనా, పవర్ లో ఉన్న పార్టీలో ఉండేందుకు ఇష్టపడుతున్నారు. చచ్చినా, బతికినా.. తమకు రాజకీయ భవిష్యత్తు కల్పించిన పొలిటికల్ ఫ్యూచర్ ఇచ్చిన నేత వెంబడే ఉంటామని మరీ స్టేట్ మెంట్లు ఇచ్చి.. తెల్లారేసరికి

## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ ఆఫీసులో సీఐ హల్ చల్

* అపాయింట్ మెంట్ లేకున్నా నేరుగా లోపలికి
* అడ్డుకున్న భద్రతా సిబ్బందిపై ఆగ్రహం
* పవన్ వారాహి పూజ చేస్తుండగా బూట్లతో లోపలికి వెళ్లిన సీఐ

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఏపీ సీఎం చంద్రబాబు

* వైసీపీ బాధితురాలు ఆరుద్రకు రూ.5 లక్షల సాయం
* వైద్య చికిత్స కోసం చెక్ అందజేసిన అధికారులు
* చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్ లకు ఆరుద్ర కృతజ్ఞతలు